వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 12, నవంబర్ 2023 | 8 పేజీలు

# పూర్తయిన నామినేషన్ల ఘట్టం..

**జిల్లాలో మొత్తం 99నామినేషన్లు స్క్రూటినీ అనంతరం అభ్యర్థుల జాబితా ప్రకటన జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలోని మూడు నియోజక వర్గాలు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి వారిగా మొత్తం 99నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్

8లో...

2 లో..



- పాలకుర్తి ప్రచారంలో బిఆర్ఎస్ హోరు కారు జోరు
- ప్రతిపక్షాలు బేజారు..
- మంత్రి ఎర్రబెల్లికి అడుగడుగున జన నీరాజనాలు

# దయన్న దూకుడు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పాలకుర్తి గడ్డపై మళ్లి గులాబి జెండా ఎగురవేయాలని గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచారంలో దూకుడు పెంచారు. పాలకుర్తిలో మూడు పర్యాయాలు విజయం సాధించి హైట్రిక్ సాధించిన విషయం విధీతమే. బిఆర్ఎస్ ప్రభుత్వం పాలకుర్తి నియోజకవర్గంలో వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధితో పాటు కేసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తు, ప్రచారంలో తనదైన శైలిలో ముమ్మరం చేయడంతో పాలకుర్తి ప్రజలు దయాకర్‌రావుకు అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారు. మంత్రి ఎర్రబెల్లి ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తుండటంతో ప్రతిపక్షాలు బెంబేలెత్తుతున్నాయి. రాజకీయ వ్యూహాలలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్న మంత్రి ఎర్రబెల్లి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్ధన్నపేటలో మూడు పర్యాయాలు గెలుపొంది హైట్రిక్ సాధించారు. డీలిమిటేషన్‌లో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ కి రిజర్వ్ కావడంతో 2009 పాలకుర్తిలో టిడిపి పక్షాన నిలబడి పాలకుర్తిలో పాగా వేసి ఘన విజయం సాధించారు. 2014, 2018 రెండు పర్యాయాలు పాలకుర్తి టిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొంది. కేసిఆర్ ఆశిస్సులతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో పరుగులు పెట్టించారనే పేరున్న దయాకర్‌రావు మంత్రిగా సీఎం కేసిఆర్ నుండి అధిక నిధులను తెచ్చి పాలకుర్తి పల్లెలను అభివృద్ధి పథంలో నడ్పించి ఎదురులేని నేతగా ఎదిగి పాలకుర్తి ప్రజల మన్ననలను పొందారు. నాల్గో సారి తనకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే పాలకుర్తిని ప్రచారంలో మొదటి



వివరాలు 2 లో..

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# మళ్లీ ఆశీర్వదిస్తే మరింత... అభివృద్ధి చేస్తా

*నల్లబెల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త*

**తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన అనతి కాలంలోనే గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వారికంటే మరింత అభివృద్ధి చేశానని మరోమారు ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.**

ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలం లోని పోచంపల్లి, బోల్లోనిపల్లి, రామథీర్ధం, హర్షనపల్లి, రామతీర్ధం, బుచ్చిరెడ్డిపల్లి, కన్నారావుపేట, అరవయ్యపల్లి, బిల్యానాయక్‌తండా, శనిగరం, రుద్రగూడెం, చిన్నతండా, పెద్దతండా, బజ్జుతండా, నారక్కపేట గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ముందుగా పోచంపల్లిలోని బద్దిపోచమ్మదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం

# మార్కెట్‌లో దీపావళి.. సందడి



## బంతి పువ్వులకు భారీగా డిమాండ్

*(పరకాల- ప్రభాతవార్త)*

మార్కెట్‌లో దీపావళి పండుగ సందడి నెలకొంది. బట్టల దుకాణాలతో పాటు పువ్వులు, టపాసుల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. పూల ధరలకు ఆకస్మాత్తుగా రెక్కలొచ్చాయి. రెండ్రోజుల నుంచి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. అలాగే పూజా సామగ్రితో పాటు పండ్లకు గిరాకీ పెరిగింది. దీపావళి పండుగ నేపథ్యంలో ధరలు మండుతున్నాయి. పువ్వులు కిలో రూ.50 నుంచి రూ.100ల పైగా ధరలు పలుకుతున్నాయి. పండుగ వేళ నోములు, ఇండ్లు, దుకాణాలు, కార్యాలయాలతో పాటు అలంకరణలో పూల వినియోగం పెరగడంతో వీటికి బాగా డిమాండ్ ఏర్పడుతోంది. అయితే డిమాండ్‌కు తగిన విధంగా పువ్వులు మార్కెట్‌కు రాకపోవడంతో ధరలను అమాంతం పెంచేసి విక్రయిస్తున్నారు.

**ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి**

### హైదరాబాద్,వరంగల్ నుంచి..

దీపావళీ పండుగ సందర్భంగా ఎక్కువగా వినియోగించే చామంతి, బంతి పూలు హైదరాబాద్, వరంగల్ ప్రాంతాన నుంచి వ్యాపారులు కొనుగోలు చేసి ఇక్కడకు దిగుమతి చేసు కుంటున్నారు. చుట్టు పక్కల ప్రాంతాల్లో పూలసాగు లేకపోవడంతో దూర్పంతాల నుంచి పూలను దిగుబడి చేసు కోవడం వల్ల ట్రాన్స్ పోర్టు, తదితర ఖర్చుల



వివరాలు 2 లో..

# మీడియా సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

జిల్లా సమీకృత కార్యాలయాల భవనంలోని మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్9ఎంసిఎంసీ)ను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సందర్శించారు. అసెంబ్లీ ఎన్నిలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటి కప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడి యాకు అందించాలని సూచించారు. వార్తా పత్రికలు,

3లో..

# మార్కెట్‌లో దీపావళి సందడి

మొదటి పేజీ తరువాయి

పోర్టు,తదితర ఖర్చుల కారనంగా ధరలు పెరుగు తున్నాయి. ఇంకో వైపు ఇటీవల కురిసిన వర్షాల వల్ల పూలసాగు దెబ్బ తినడంతో పూల కోరత ఏర్పడింది.

**పూలలో రకాలు ఎన్నో...**

చందమామ, రాజావైట్, ఆస్టల్, రెడ్ వంటి ఎన్నో రంగు రంగుల్లో చామంతి పూలు లభిస్తు న్నాయి. బంతిలో ఎల్లో, రెడ్‌తో పాటు కాగడం మల్లె, మల్లెపూలు రకరకాల పూలకు భలే



డిమాండ్ పలుకుతోంది. కనకాంబరం కొరత వల్ల రూ.600 వరకు ఉన్న పూల ధర ఏకంగా రూ.1200 వరకు ఎగబాకింది. కాగడమల్లె, మల్లె పరిస్థితి కూడా అదే విధంగా మారింది. అయితే దీపావళికి లక్ష్మి పూజలు పూజ లతో పాటు వ్యాపార సమేదాయాలు, గృహ అలం కరణకు ఎక్కువ మొత్తంలో పూలను కొనుగోలు చేస్తున్నారు

**నేడు దీపావళి వ్రతం...**

దీపావళి పర్వదినం సందర్భంగా ప్రజలలో దీపావళి వ్రతం(నోములు) ఆదివారం నాడే



కార్యక్రమం చేసుకోవాలని కుంకుమేశ్వరస్వామి అర్చకులు కోమళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ తెలిపారు. శనివారం మాట్లాడుతూ ప్రజలలో దీపావళి నోములు ఏ రోజులలో నిర్వహించు కోవాలో అయో మయంలో ఉన్న దృష్ట్యా ఆశ్వ యుజ అమా వాస్య ఆదివారం రోజున శ్రీకేదరేశ్వర వ్రతములు(నోములు) చేసుకోవాలని తెలి పారు. అదేవిధంగా ఆదివారం నాడు భక్తులు, ప్రజలు హారతులు,ధనలక్ష్మి పూజ జరుపు కోవాలని అన్నారు.

**అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు..**

దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల అమ్మకాలు పెరగడంతో అదే అదునుగా భావించిన వ్యాపారులు అధిక ధరలకు విక్రం ఇంచి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం వస్తువులను అమ్మే విసయంలో జీఎస్టీని అమలు చేస్తుండగా టపాకాయల విషయంలో జీఎస్టీ బిల్లులే తేకపోవడం విశేషం. ఎమ్మార్పీ రేటు ప్రకారం ప్రభుత్వం వస్తువులపై పన్నులు విధించే అవకాశం ఉండగా టపాకాయల విసయంలో ఎమ్మార్పి రేటుకు అమ్మకాలు ఎలాంటి పొంతన లేకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగ దారుల నుండి డబ్బులు అదనంగా వసూలు చేస్తున్నారు. అలాగే పట్టణంలో గత కొన్ని సంవత్స రాలుగా టపాకాయల దుకాణాలను పట్టణానికి దూరంగా ఏర్పాటు చేయాలనే పోలీస్ శాఖ ఆదేవాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దుకాణాలను ఏర్పాటు చేశారు. కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసుకొని యథేచ్ఛగా అమ్ము కుంటున్నారు. పండుగ సందర్భంగా టపాకాయల దుకా ణాలతో పాటు పూల దుకా ణాలు, మిఠాయి దుకాణాలు ప్రజలతో కిటకిట లాడు తున్నాయి. కాగా లపాకాయల అమ్మకాల విష యంలో అధికారులు స్పందించి అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా

మొదటి పేజీ తరువాయి

నిర్వ హించారు. అంతకు ముందు గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే పెద్దికి బిఆర్ఎస్ శ్రేణులు డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలు, బతుకమ్మలు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో పంటలు ఎండిపోయి రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడి దు:ఖ సాగరంలో మునిగిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ప్రాజెక్టులను నిర్మించడంతో పాటు మిషన్‌కాకతీయ పేర్లతో చెరువులను పూడికి తీయించి నీటి నిల్వలను పెంచి రైతన్నలకు నీనున్నానని భరోసా ఇచ్చారు. తాను గెలిచిన సమయం నుండి నేటి వరకు రెండు సంవత్స రాల కరోనా కష్టకాలం



వచ్చినప్పటికి మిగతా సమయంలో అనేక రకాల అభివృద్ధి పనులు చేసిన కార్యక్రమాలు మన కళ్ల ముందు కనబడుతున్నాయని మరో పక్క రంగాయ చెరువుకు ప్రాజెక్టు పేరుతో కొంత మంది గతంలో ఎమ్మెల్యేగా చేసిన నాయకులు సుమారు మూడు వేల ఎకరాలను ముంపునకు గురి చేసే ప్రయత్నం చేస్తే ఆ ముంపునకు ఒక్క ఎకరం గురి కాకుండా రంగాయ చెరువుకు గోదావరి జలాలను తీసుకొచ్చి మూడు పంటలకు నీళ్లందించడంతో పాటు రైతన్నల కాళ్లు కడిగానని ఆయన గుర్తు చేశారు. గ్రామాలలో అంతర్గత



రోడ్లు, ఎన్నడు లేనివిధంగా నిర్మించానని ఇదంతా మీ అందరి ఆశీర్వాదమే అని ఆయన పేర్కొన్నారు. కొంత మంది కావాలని అసత్యపు ప్రచారాలు చేస్తూ కావాలనే బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. రాభోయే ఎన్నికల్లో రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని తనను అఖండ మెజార్టీతో గెలిపించి మన ప్రాంత మరింత అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా నియోజకవర్గంలో అందించానని నర్సంపేట నియోజకవర్గంలో తాను కొట్లాడి మెడికల్ కాలేజీ, వెయ్యి పడకల ఆసుపత్రి, ఉద్యానవన పరిశోధన కేంద్రాన్ని మంజూరి చేయించిన విషయం నిజం కాదా అని ఆయన గుర్తు చేశారు. మీ బిడ్డగా తనను ఆశీర్వదించమని మరింత మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన కోరారు.

**శివాలయంలో ప్రత్యేక పూజలు....**

మండల కేంద్రంలోని శివాలయంలో ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోరుతూ ఆయన సతీమణి, స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి అభిషేకం, అర్చన నిర్వహించి నియోజకవర్గ ప్రజలు పాడిపంటలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఆమె కోరినట్లు పేర్కొన్నారు.

**బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు....**

మండలంలోని పలు గ్రామాలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా చేరారు. వారికి పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్యే పెద్ది పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని హామి ఇచ్చారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీ కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, కన్వీనర్, ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# దయన్న దూకుడు

మొదటి పేజీ తరువాయి



మొదటి దశ ప్రచారాన్ని పూర్తి చేశారు. కాగా కాంగ్రెస్ పార్టీ పక్షాన టిక్కెట్ దక్కించుకున్న ఎన్ఆర్ఐ ఝాన్సీ రెడ్డి కోడలు యశస్విని రెడ్డిని వ్యూహా త్మకంగా కాంగ్రెస్ అదిష్టానం ఎర్రబెల్లిపై పోటికి నిలిపారు. రాజకీయాలకు కొత్త అయి నప్పటికి ఝాన్సీ రెడ్డి సహ కారంతో యశస్విని రెడ్డి ప్రచారాన్ని నిర్వహిస్తున్నప్పటికి వ్యూహాత్మకంగా పల్లె పల్లెన తన అనుచరులతో కార్యకర్తలతో ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా చేసిన పనులను, కేసిఆర్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. జనహృదయ నేతగా పేరున్న దయాకర్‌రావుకు ప్రచారానికి పాలకుర్తి ప్రజలు నీరాజనాలు పలుకు తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగం గానే శనివారం తొర్రూరు మండలం గుర్తూరుతో పాటు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై యువత



దయన్న సమక్షంలో భారీగా చేరారు.

**ఈనెల 14న తొర్రూరుకు సీఎం రాక....**

కాగా ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు శంకుస్థాపనల ప్రారంభోత్సవంలో మంత్రి కేటిఆర్ పాలకుర్తి పర్యటనకు వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కాగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 14న గులాభి అధినేత సీఎం కేసిఆర్ పలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో జరగనున్న ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభకు సీఎం కేసిఆర్ హాజరవుతున్నట్లు మంత్రి ఎర్రబెల్లి తెలిపారు.

## గొల్ల, కురుమలకు బిజెపి
# అన్యాయం చేసింది

**-బిసి, సిఎం అంటూనే దొరల కొమ్ము కాస్తున్న బిజెపి**

**-యాదవ సంఘం మండలాధ్యక్షుడు గంగారాజం**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

వేములవాడ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్‌పల్లికి చెందిన తుల ఉమకు టికెట్ బిజెపి అధిష్టానం కేటాయించి చివరి నిమిషంలో బి ఫాం ఇవ్వకుండా వేరే వారికి కేటాయించి గొల్ల, కురుమలను బిజెపి అన్యాయం చేసిందని మల్లాపూర్ మండల కేంద్రంలో అఖిల భారతీయ యాదవ సంఘం మలా ్లపూర్ మండలాధ్యక్షుడు సంఘ గంగరాజం తెలిపారు. శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇలా యాదవ సంఘానికి చెందిన వేములవాడ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ తుల ఉమకు కేటాయించి మోసం చేయడం సరికాదని బిజెపి అధిష్టానం ఇలా యాదవుల మనోబావాలతో చెలగాటామాడటం హేయమైన చర్య అని బిజెపి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాదవులకు ఎక్కువ టికెట్స్ ఇచ్చిన, మా ఉమ్మడి కరీంనగర్‌లో ఒక్కటే వేములవాడ టికెట్ కేటాయించిన సంతోషం ఉన్న తరుణంలో యాదవులను ఇలా కించపరిచేలా దొరల కోసం యాదవులను అవమానపరచడాన్ని ఖండిస్తున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిసంతోష్‌యాదవ్, మల్లాపూర్ సంఘం గౌరవాధ్యక్షుడు వేల్పుల రాజగంగారాం, ఉపాధ్యక్షుడు బజార్ మదన్, నరేష్, శంభు అనిల్, మధు, మల్లేస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయం మహా అద్భుత కట్టడం

### మహానంది ఎంపీడీఓ శివ నాగజ్యోతి బండి ఆత్మకూరు ఎంఈఓ మెహన్ రెడ్డి



వెంకటాపూర్, నవంబర్ 11, ప్రభాతవార్త : కాకతీయులు నిర్మించిన అద్భుత కట్టడం రామప్ప దేవాలయం అని ఆంధ్రప్రదేశ్ మహానంది ఎంపీడీఓ గుడిపాటి శివ నాగజ్యోతి, బండి ఆత్మకూరు ఎంఈఓ మెహన్ రెడ్డి అన్నారు. వెంకటా పూర్ మండలంలోని రామప్ప దేవాలయాన్ని శనివారం సందర్శించి, రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఉమా శంకర్ దేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు. దేవాలయం గైడ్ గోరంట్ల విజయ కుమార్ దేవాలయం ప్రాశస్త్యం, శిల్పకళా సంపద గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామప్ప దేవాలంలో అశేష శిల్పకళా సంపద ఉందని అన్నారు. కాకతీయులు రామప్ప దేవాలయం నిర్మించగా, శిల్పి రామప్ప పేరున దేవాలయాన్ని పిలు వడం కాకతీయుల గొప్ప తనానికి అద్దం పడుతుందని తెలిపారు. రామప్ప దేవాలయం దర్శించు కునే ప్రతి ఒక్కరికి ఇక్కడ ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. రామప్ప దేవాయలం తో పాటు రామప్ప సరస్సు మరో అద్భుతమని, రైతుల పంట భూములకు సాగునీరందించడం కోసం చెరువులు తవ్వించడం ప్రజల పట్ల వారికి ఉన్న ప్రేమకు తార్కాణమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా వారి వెంట సిరివెల్ల మండలం బోయల కుంట్ల యుపి పాఠశాల బయాలజీ ఉపాధ్యా యులు పోగుల రాజశేఖర రెడ్డి, పీఆర్టీయు టిఎస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల శైలేందర్, టియుడబ్ల్యుజె సంఘం సభ్యురాలు పెండ్యాల ఇందిరా దేవి ఉన్నారు.

# ప్రజా జీవితం అందరికి ఆదర్శం

### -ములుగు డీఎస్పీ రవీందర్ సూచనలు



మేడారం, ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాజీలను మచ్చిక చేసుకునేందుకు పోలీసు అధికారులు లొంగిపోయిన మాజీ మెలిటెంట్‌లకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. తాడ్వాయి ఎస్సై ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో మండలం పరిధిలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ములుగు డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ .. మనం బాగుంటేనే మన కుటుంబాలు ప్రశాంతంగా ఉంటాయన్నారు. అంతే కాకుండా మనమందరం కోరుకునేది మంచి నడవడికగా ఉండాల న్నారు. ఎన్నికలు సమీ పిస్తున్న తరుణంలో లొంగి పోయిన మావో యిస్టులు, మాజీ మిలి టెంట్‌లు, ప్రజా జీవితం లో ఉన్నందున ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరిం చడం మీ బాధ్యత అని అన్నారు. మావోయిస్టులకు సహక రించి మాయని మచ్చగా ఏర్పడిన జీవితాన్ని మర్చిపోవాల్సిందిగా కోరారు. ఇక నుండి మంచి జీవితాన్ని అందుకోవాలన్నారు. అదే మనకు కావాల్సిన భవిష్యత్తు కార్యక్రమం అని అన్నారు. మేడారంలో ఎల్లుండి అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున మాజీలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని అన్నారు. జెమిలి ఎన్నికల్లో భాగంగా మాజీ మిలిటెంట్‌లు ప్రతి బూత్ వద్ద వాళ్లే ఉండి ఎన్నికలు జరిగేందుకు సహకరించి పోలింగ్ డబ్బాలు వెళ్ళే వరకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పస్ర సీఐ శంకర్, సీఆర్‌పీఎఫ్ బలగాలు, సివిల్ పోలీసులు ఉన్నారు.

## మీడియా సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: జిల్లా సమీకృత కార్యాలయాల భవనంలోని మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్9ఎంసిఎంసీ)ను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సందర్శించారు. అసెంబ్లీ ఎన్నిలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ పేపర్‌లు, టెలివిజన్ చానెల్స్‌లు స్థానిక కేబుల్ నెట్‌వర్కులు, సోషల్‌మీడియా, మూవిహాస్‌లు, ఎస్ఎంఎస్‌లు, ఇతర ఆడియో, వీడియో, విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సమాచార, పౌర సంబందాలు, శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.లక్ష్మణ్‌కుమార్, ఎంసిఎంసి సభ్యులు భూపాల్, దాసరి కృష్ణారెడ్డి, అరుణ, ఎలక్షన్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన జనరల్ అబ్జర్వర్



నెక్కొండ, నవంబర్ 11, ప్రభాతవార్త: నెక్కొండ మండలంలోని జనరల్ అబ్జర్వర్ యస్ షణ్ముగ రాజన్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించి రెవెన్యూ సిబ్బందిని మరియు పోలీస్ వారిని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో పవన్ కుమార్, సీఐ హతి రామ్ నాయక్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, నెక్కొండ ఎస్సై జానీ పాషా, గిర్దావర్ నరేందర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీగా ఓటు వేద్దాంనిజాయితీగా ఓటు వేద్దాం



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లా కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రారంభించిన సెల్ఫీ పాయింట్ వద్ద శనివారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సెల్ఫీలు దిగి ఓటుహక్కు పక్కాగా వినియోగించుకుంటాం నిస్వార్థంగా, నిజాయితీగా ఓటువేద్దాం అని నినాదించారు. ఈసందర్భంగా వారితోపాటు జిల్లా స్వీఫ్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్, జిల్లా అధికారులు, హౌసింగ్ ఈఈ దామోదర్‌రావు, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డీపీఆర్వో రాజేంప్రసాద్ తదితరులు సెల్ఫీలు దిగారు. అనంతరం వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఓటుహక్కు వినియోగంపై సమాజంలో అత్యంత విలువైన వృత్తి జర్నలిజమని, ప్రతీ ఒక్క జర్నలిస్టు ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన గురించి తెలియచేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచనల ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటుహక్కు వినియోగం కోసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఎటువంటి ఆధారాలు లేని సోమ్ముమను పట్టుకున్న పోలీసులు



గార్ల, నవంబర్11 ప్రభాతవార్త: ఆధారాలు లేకుండా కొంత సొమ్ముతో కారులో ప్రయా ణిస్తున్న వ్యక్తి వద్దనున్న సొమ్మును సీజ్‌చేయడం జరి గిందని ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రానున్న అసెంబ్లి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ ఆదేశాల మేరకు శనివారం డోర్నకల్ వెళ్ళే రహదారిలో పోలీస్‌సిబ్బందితో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈక్రమంలో ఆమార్గం నుండి వస్తున్న కారును ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేయగా వ్యక్తి వద్ద 64,320రూపాయలు కలిగి ఉండటంతో విచారించగా ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో ఆసొమ్మును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. సీజ్ చేసిన సంబందిత సొమ్ముకు సరియైన ఆధారాలు అందిస్తే విచారణ చేసి తిరిగి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. తొలుత స్థానిక రైల్వేస్టేషన్‌లో పోలీస్‌సిబ్బందితో విస్తృతంగా తనిఖి నిర్వహించడం జరిగిందని, తనిఖీలను ముమ్మరం చేయడం ప్రతివాహాన్ని, ప్రతివ్యక్తిని తనిఖీ చేడయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలను అతిక్రమించి నగదును అక్రమంగా తరలిస్తే సీజ్‌చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకంపై మహిళలకు శిక్షణ



గూడూరు, నవంబర్ 11, ప్రభాతవార్త: మండలంలోని గాజులగట్టు గ్రామంలో పొదుపు సంఘాల మహిళలకు మానుకోట సాయి స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. నాబార్డు సహకారంతో లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎల్ఇడిపి) కింద సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో పది సంఘాలకు చెందిన 30 మంది మహిళలకు వారం రోజుల పాటు తేనెటీగల పెంపకం పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రూప్‌కు ప్రాతినిధ్యం వహించిన గ్రామానికి చెందిన నాయిని భిక్షపతి మాట్లాడుతూ తేనెటీగల పెంపకంలో శిక్షణ పొందిన మహిళలకు నాబార్డు సహకారంతో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థికసాయమంది ఉపాధి అవకాశాలకు తోడ్పాటునందివ్వనున్నారని తెలిపారు.

## బిజెవైయం జిల్లా అధికార ప్రతినిధిగా శోభన్

కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త: బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా కేసముద్రం పట్టణానికి చెందిన దారావత్ శోభన్‌నాయక్ నియామక మయ్యారు. ఈమేరకు బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ శనివారం నియామక ఉత్తర్వులు అందజేసారు. ఈ సందర్భంగా శోభన్‌నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.


**IN THE COURT OF THEIV ADDITIONAL DISTRICT & SESSION JUDGE RANGA REDDY DISTRICT: L.B.NAGAR**
**O.S.NO. 88 OF 2013**

Between:
**Smt. Kamala Bai & Others ...Plaintiff**
And
**Rajan Singh & Others ...Defendants**
To
**1. Maqusood Bin Abood** s/o bood Bin Mohammed, aged 47 years, occupation business, r/o 9-7-323, Second Lancer, Mohammadi Lane, Toli Chowki, Hyderabad. Defendant No.18
**2. Gautam Mangari,** s/o M. Ramchander, aged about 44 years, occ: software engineer, villa No.172, Indu Fortune Fields, KPHB Phase-13, Near Hitech City, Kukatpally, Hyderabad. Defendant No.19
**3. Smt. Aparna Mangari,** w/o Gautam Mangari, aged about 42 years, occ: software engineer, villa No.172, Indu Fortune Fields, KPHB Phase-13, Near Hitech City, Kukatpally, Hyderabad. Defendant No.20
**4. Smt. Kalpana Pabba,** w/o Sr Sridhar Pabba, aged 41 years, business, r/o Plot No.191, Gun Rock Enclave, Road No.12, Sikh Village, Secunderabad. Defendant No.21
**5. Smt. Chitimalla Swetha** w/o Sri Poorna Chander Ravva aged 32 years, occupation software engineer, H.No.8-10-107, Bandeli Street, Girmajipet, Warangal. Defendant No.22. **...Defendants No.18 to 22**

Please take notice that my client has filed the above suit for declaration of title and possession. During he pendency of the proceedings you defendants No.18 to 22 were added as defendants and the suit is now posted to to **24.11.2023** for your appearance and written statement if any. Hence you are requested to cause your appearance either in person or through your advocate on 24.11.2023 before the above said court.

**Peri Venkata Ramana**
**K.K. Mahender Reddy**
**Peri Prabhakar**
**Rasheeda Thabassum**
**Ch.Avinashkumar**
**Advocates**
Flat No.102, Narvens Vaishno Sudhaam, Gulmohar Avenue, Somajiguda, Hyderabad-500 082.
**Mob: 9391038847**

# మానుకోట యంపిగా పోటిచేస్తా :బలరాంనాయక్

ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్



మానుకోట యంపిగా తాను పోటిచేస్తానని అమేరకు తనకు సోనియా ,రాహుల్‌గాందీ, ఖర్గే,వేణుగోపాల్ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సునీల్ ఖర్గే లు హామిఇచ్చారని కేంద్రమాజీ మంత్రి బలరాంనాయక్ తెలిపారు.మానుకోట ఎమ్మేల్యేటికెట్‌కోసం తీవ్రంగా ప్రయత్నం చెయ్యడమేగాక తానే పోటి చేస్తానని అదిష్టానం తనకే టికెట్ ఇస్తుందని చెప్పడమేగాక ఈ నియోజక వర్గంలోని అర్బన్ మండలంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అద్యక్షులను వేసుకోవడం జిల్లా కేంద్రంలో అర్బన్ కార్యాలయం పేరుతో మరో కార్యాలయం ఏర్పాటు చేసి ప్రచారం కూడా చేసుకున్నాడు కాని అదిస్టానం బలరాంకు బారి షాక్ ఇచ్చి మానుకోట ఎమ్మేల్యే అభ్యర్దిగా స్థానికుడు డాక్టర్ మురళీనాయక్‌ను ప్రకటించింది.సర్వేలో నాకంటే 1,2 శాతం మురళీనాయక్‌కు రావడంవల్లనే ఇచ్చిఉండవచ్చునని అదిష్టాన నిర్ణయమే శిరోదార్యం అన్నాడు. రెండుసార్లు పార్లమెంటుకు పోటిచేసి ఓటమిచెందగా 2018లో ఎమ్మేల్యేగా పోటిచేసి ఓడిపోగా మరల టికెట్ కోసం చేసిన ప్రయత్నం విఫలమైంది.మానుకోట సీటు రాకపోవడంతో తన భవిష్యత్ ఏమిటని అదిష్టానం వద్ద తన బాదను చెప్పుకోవడంతో మానుకోట యంపిగా అవకాశం ఇస్తామని హామి ఇచ్చారని బలరాం తెలిపాడు.శనివారం జిల్లాకేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ పూర్తి హామి ఇచ్చారని చెప్పిన బలరాం తాజ్ హోటల్‌లోని రూం నెంబరు 40లో వేణుగోపాల్ రేవంత్‌రెడ్డిలు తన యంపిగా పోవాలని కోరడమేగాక టికెట్ నీకేనని తేల్చిచెప్పారని తెలిపాడు.తాను కాంగ్రెస్ పార్టీకి విదేయుడనని పార్టీ కోసం తాను పనిచేస్తానని మహబూబాబాద్ పార్లమెంటు పరిదిలో ఉన్న 7స్థానాలను తాను గెలిపించి రాహుల్, సోనియాలకు గిఫ్ట్‌గా ఇస్తానని అన్నారు. మానుకోటలో మురళీనాయక్ గెలుపుకోసం ప్రచారం చేస్తానని తెలిపారు తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని దీమా వ్యక్తం చేశాడు.ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ అద్యక్షడు ఘనపురపు అంజయ్య, నెల్లికుదురు మాజీజడ్‌పిటిసి వెంకటేశ్వర్లు, యావవరెడ్డి,అరుణ్ తదితరులు ఉన్నారు.

# వర్కర్లను మోసం చేస్తున్న కాసం ఫ్యాషన్-రోడ్డెక్కిన వర్కర్లు

మహబూబాబాద్, ప్రభాతవార్త






మహబూబాబాద్ పట్టణంలోని గత నెల 5వ తేదీన అట్టహాసంగా ప్రారంభమైన కాసం ఫాషన్ అందులో పనిచేస్తున్న వర్కర్లను మోసం చేస్తుందని వర్కర్లు తెలిపారు. శనివారం స్థానిక కాసం ఫాషన్ ఎదురుగా నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నెలలో ప్రారంభానికి ముందే సుమారు 150మంది వర్కర్లను నియమించారని నెలరోజులు సాఫిగా సాగిన అనంతరం ఇటీవల 30మంది వర్కర్లను ఎలాంటి సమాచారం లేకుండా తీసివేశారని వారు ఆరోపించారు. పండుగ సీజన్ సమయంలో మాతోని వెట్టిచాకిరి చేయించుకొని ఇప్పుడు వద్దంటే మేము ఎటు వెళ్లాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర షాపులలో పనిని వదులుకొని నూతనంగా ప్రారంభమైన కాసం ఫాషన్‌లో చేరామని ఇప్పుడు ఏ మోహం పెట్టుకొని మరల ఆ షాపులకు వెళ్తామని అన్నారు. ఉన్నపలంగా తీసేయడం వలన మా జీవితాలు నడిరొడ్డున పడ్డాయని వారు తీవ్రమనస్థాపంతో చెప్పారు. కాసం ఫాషన్ మేనేజర్‌తో జర్నలిస్టులు వివరణ కొరగా మీకేమి సంబందం లేదని విలేఖరులపై దురుసుగా ప్రవర్తించాడు. వర్కర్ల నిరసన తెలుసుకున్న జిల్లా పోలీస్ యంత్రాంగం కాసంఫాషన్‌కు చేరుకొని వర్కర్లతో మాట్లాడి యాజమాన్యాన్ని సంప్రదించి న్యాయం చేస్తామని నిరసన విరమింపచేశారు.

–లేబర్ అసిస్టెంట్ కమీషనర్ రమేష్ వివరణ: వర్కర్ల ధర్నా విషయాన్ని తెలుసుకొని అక్కడకు వెళ్లడం జరిగిందని వర్కర్లతో మాట్లాడడం జరిగిందన్నారు. యాజమాన్యం లేకపోవడంతో వారిని ఫోన్‌లో సంప్రదించారు. రెండు,మూడు రోజుల్లో వారితో పూర్తిగా సంప్రదించి తగు న్యాయంచేస్తామని తెలిపారు. వర్కర్లను తీసివేయాలంటే వారికి ఒక నెల ముందుగానే సమాచారం ఇవ్వాలని లేనియెడల ఒక నెల రోజుల వేతనాన్ని ఇవ్వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే భర్త హరిసింగ్ మోసం చేశారు



ఇల్లందు,అర్బన్,నవంబర11, ప్రబాతవార్త:

ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్ మాకు ఇవ్వాలసిన డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని డబ్బులు ఇవ్వమని అడిగితే మీకు నచ్చింది చేసుకోమంటుబెదిరిస్తున్నట్లు బాధితులు గడిపిర్తి శ్రీను,అయన భార్య,దమ్మాలపాటి ప్రసాద్‌లు ఆరోపించారు.ఈ మేరకు వారి స్వగృహంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ, తమది వ్యవసాయ కుటుంబం అని,ఎమ్మెల్యే భర్త హరిసింగ్ మహబుబాద్ వద్ద తనతోపాటు మరో ఇద్దరు మొత్తం నలుగురం కలిసిరెండు ఎకరా భూమిని కోనుగోలు చేసామన్నారు.అయితే ఇట్టి భూమిపై మాకు తెలియకుండా బ్యాంక్‌లో లోన్ తీసుకున్నడ న్నారు. ఇది తెలిసి తాము తప్పుకోవాలని అనుకోని నిర్ణయించుకోగా మాకు ఇవ్వవాల్సి న డబ్బును తిరిగి ఇవ్వాలని అడుగగా ఇవ్వాల్సి న రూ.55 లక్షల్లో రూ.30లక్షలుఇచ్చా రన్నారు. మిగిలిన రూ.25 లక్షలను ఇవ్వమని అడిగితే నేను ఇవ్వను నీకు నచ్చింది చేసుకోమని బెరిస్తున్నట్లు వాపోయ్యారు.మాకు డబ్బులు ఇచ్చేవిషయమై రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,కోనేరు చిన్ని,సత్యవతితి రాథోడ్,ఎంపీ కవిత సమక్షంలో పంచాయతి చేయగ ఇస్తామని ఒప్పుకోనినేడు ఇవ్వనంటు బెదరిస్తున్నట్లు వాపోయ్యారు.గతంలో తాము చాల మందిని ఇలానే చేసామని ఎక్కువ మాట్లాడుతే లారీతో గుద్ది చంపిస్తామని గతంలోఇలా చాలా చేసామని బెరిస్తున్నట్లు ఆరోపించారు.ఎమ్మెల్యే భర్త హరిసింగ్‌తో మాకు.మాకుటుంబానికి ప్రాణహని ఉందన్నారు,మా డబ్బులు మాకుఇవ్వకుంటే ఆందోళన చేస్తామని ఎంత దూరమైన పోతామని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

కారేపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త :

విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం 4మండలాల అధ్యక్షునిగా ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ దేవాలయ పూజారి కొత్తలంక కైలాస శర్మను శనివారం ఏకగ్రీవంగా పురోహితుల సంఘం ఎన్నుకున్నారు. కారేపల్లి శివాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాథపాలెం మండలాల విజయవిఘ్నేశ్వర పురోహిత సంఘం అధ్యక్షులుగా పనిచేసని గుండు రామచంద్రమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అధ్యక్షుని మృతి పట్ల పురోహితుల సంఘం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ తీర్మానం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో అర్చక వృత్తిని కొనసాగిస్తూ ప్రజల మన్ననలను చూరగొన్నా రన్నారు. బాధిత అర్చక కుటుంబానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి అర్చక సంఘం ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అర్చక సంఘం కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు. కోట మైసమ్మ అమ్మవారి దేవస్దానం ఉసిరికాయపల్లి గ్రామం అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మను కారేపల్లి, కామేపల్లి, గార్ల, రఘునాథపాలెం మండలాల విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘంఅధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శి గణపతిభట్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాక్షులు వెలవలపల్లి సురేష్‌శర్మ, కోశాధికారి గణపతిభట్ల మధుసూదన్‌శర్మ, గౌరవాధ్యక్షులు గణపతిభట్ల వెంకటేశ్వరశర్మ, ముఖ్య సభ్యులు తూములూరి వెంకటశాస్త్రి, చల్లా రామశర్మ, తంగుతుర్తి ప్రసాద్‌ను ఎన్నుకున్నారు.







# విశ్వరూప సభకు భారీగా బయలుదేరిన ఎమ్మార్పిఎస్ శ్రేణులు



గార్ల, నవంబర్11 ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని పెరేడ్ మైదానంలో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మంద కృష్ణమాదిగ ఆద్వర్యంలో శనివారం జరుగనున్న మాదిగ విశ్వరూప మహసభకు మండల కేంద్రం నుండి ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు తరలి వెళ్ళారు. ఈసందర్బంగా ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఎస్సి రిజర్వేషన్లను చట్టబద్దత కల్పించాలని మాదిగ, మాల ఉపకులాల చట్టబద్దత కోసం ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# పాలక ప్రభుత్వ అభ్యర్థులను నిలదీయండి



గార్ల, నవంబర్11 ప్రభాతవార్త:

విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాలక ప్రభుత్వాల అభ్యర్థులను అడుగడున నిలదీయండని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో పార్టి ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఏరాజకీయపార్టిలు అధికారంలోకి వచ్చినా విద్యారంగాన్ని విస్మరిస్తున్నారని, కార్పోరేట్ శక్తులకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంటు విద్యారంగానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలకు విద్య సమానంగా అందే పరిస్థితులు లేకుండా పోయాయని, విద్యారంగానికి అధికనిధులు కెటాయించి బలోపేతం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలకు కొత్తభవనాలను నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అనిల్, భావ్‌సింగ్, అశోక్, సతీష్, సాయికిరణ్, రాజ్‌కుమార్, శ్రీరామ్, తదితరులున్నారు.

# 15న కోదండరాం రాక:డాక్టర్ దోలి

ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

ఈనెల 15జ తెలంగాణ జనసమితి అదినేత ప్రొఫెసర్ కోదండరాం మానుకోటకు వస్తున్నారని జనసమితి జిల్లా అద్యక్షులు డోలి సత్యనారాయణ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని నలంద కళాశాల అవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఈనెల 15నఉదయం 11గంటలకు మానుకోట నియోజకవర్గలోని ఉద్యమకారులతో సమావేశంఉంటుందని అట్లనే అదేరోజు సాయంత్రం 4గంటలకు డోర్నకల్ నియోజకవర్గంలోని కొరివిలో కూడా ఉద్యమకారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడటానికే కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం జరిగిదని ఈ సమావేశాలకు అయా నియోజక వర్గాలలోని ఉద్యమకారులు పాల్గోనాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు పిల్లిసుదాకర్,మాలోత్ రవినాయక్,ఖాజాపాష,మాలోత్‌గణేష్,నూనావత్‌రామన్,సురేష్,సాయి,శంకర్,మోహన్ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలు పోస్టల్ బీమాను సద్వినియోగం చేసుకోవాలి

**-మంథని సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ అజారుద్దీన్ సయ్యద్**

కాటారం, నవంబర్ 11, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలు పోస్టల్ భీమాను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ మంథని సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ అజారుద్దీన్ సయ్యద్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. వార్షిక ప్రీమియం రూ.399తో 10లక్షల భీమా, పోస్టల్ డిపార్ట్మెంట్ నుండి రూ.396, 399లతో రూ.10లక్షలు, రూ.10లక్షల ప్రమాద భీమాను అందించే రెండు పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన పాలసీ దారునికి ఆసుపత్రి ఖర్చులు కూడా రూ.60వేలు చెల్లింపడం జరుగుతుందని తెలిపారు. ఈయొక్క పథకం గ్రామీణ ప్రాంత ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని, కావున మంథని పోస్టల్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచ్ పోస్టాంసులు, వాటి యొక్క కుగ్రామాలలో పోస్టల్ ఉద్యోగుల ద్వారా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంథని సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ అజరుద్దీన్ సయ్యద్ తెలిపారు.



# పోలీంగ్ శాతం పెంచేలా అవగాహన కల్పించండి

**-ఎలక్షన్ సెంట్రల్ అబ్జర్వర్ సియన్ శ్రీధర**

**-ఎన్నికల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన అబ్జర్వర్**

మహముత్తారం, నవంబర్ 11, ప్రభాతవార్త

ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొర్లకుంట గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పోలీంగ్ కేంద్రాన్ని సియన్.శ్రీధర గౌడ ఐఏఎస్ సెంట్రల్ అబ్జర్వర్ ఆకస్మీకంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో పోలీంగ్ కేంద్రాలలో ఏర్పాట్లు సరిగా ఉండాలని, పోలీంగ్ శాతం ఎక్కువగా ఉండే విధంగా చూడాలని వారు సూచించారు. వారివెంట తహశీల్దార్ డి.శ్రీనివాస్, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ యం.శ్రీనివాస్ రావు, యస్ఐ సుధాకర్ దాసరి, పంచాయతీ కార్యదర్శి బాపు, బియల్ఓ ప్రతిభ, గ్రామ పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధైర్యపడకండి.. పార్టీ అండగా ఉంటుంది

**బిఆర్ఎస్ యువజన నాయకులు పుట్ట శ్రీహర్ష**

మల్హర్రావు, నవంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని దుబ్బపేట గ్రామంలో ఇటీవల మరణించిన అజ్మీర సమ్మయ్య నాయక్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ యువజన నాయకులు పుట్ట శ్రీహర్ష శనివారం పరామర్శించారు. శ్రీహర్ష మాట్లాడుతూ..బాధ్యత గల సమ్మయ్య నాయక్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడొద్దని, పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. పరామర్శలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, సొసైటీ ఛైర్మన్ చెప్యాల రామారావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, సర్పంచ్ అజ్మీర ప్రమీల-రాజు నాయక్, నాయకులు అజ్మీర బాలాజీ నాయక్, బండ రాజు, పులిగంటి రాములు, మిరియాల దిలీప్ రావు, భూక్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ విశ్వరూప మహాసభకు తరలిన కేయూ ఉద్యోగ, విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 11 ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ హైదరాబాద్లో నిర్వహించే మాదిగ విశ్వరూప మహాసభకు కేయూ నుంచి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కేయూ ఇన్చార్జి డాక్టర్ వడ్డేపల్లి మధు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్యువల్ టీచర్స్, పార్ట్టైం లెక్చరర్స్ మాదిగ పరిశోధక విద్యార్థులు తరలివెళ్లారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్, డాక్టర్ రవీందర్, డాక్టర్ భిక్షపతి,డాక్టర్ సత్యజుల, డాక్టర్ చిలువేరు రాజ్కుమార్, డాక్టర్ దాసయ్య, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ సంజీవ్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ నాగేశ్వర్, డాక్టర్ రవి, డాక్టర్ స్వామి, మందా భాస్కర్, కిరణ్, సంపత్ ఉన్నారు.



## కేయూ కబడ్డీ జట్టు కోచ్గా పల్లపు కిషన్



ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 11 ప్రభాతవార్త :

దక్షిణ జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ పురుషుల టోర్నమెంట్ 2023-24 కేయూ జట్టుకోచ్గా భీమారంకుచెందిన పల్లపు కిషన్ నియమితులయ్యారు. కిషన్ నియామకం పట్ల 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు ఆటికం రవీందర్ రాజు, రాయికంటి సురేష్, నేతాజీ యూత్ అధ్యక్షుడు గడ్డం రమేష్, ఉపాధ్యక్షుడు కొండపలుకల దేవరాజు, రాయకంటి సుభాష్, సీనియర్ క్రీడాకారులు, బంధువులు, స్నేహితులు, డివిజన్ ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టును పరామర్శించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, నవంబర్ 11, ప్రభాతవార్త

ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా పరకాల నియోజకవర్గ ఓ దినపత్రిక విలేకరి గడ్డం బాలరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. శనివారం పరకాల మండలం నాగారం గ్రామంలో బాలరాజు స్వగృహంలో పరకాల శాసనసభ్యుడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టులకు అండగా ఉంటానని నియోజకవర్గ పరిధి లోని జర్నలిస్టులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా వారికి పెద్దన్నగా అండగా నిలుస్తానని ఎన్నికల విధి నిర్వహణలో జర్నలిస్టులు జాగ్రత్తలు తీసు కోవాలని కుటుంబాన్ని ఆలోచించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ఎన్నికల నియమావళిపై అవగాహన



మహముత్తారం, నవంబర్ 11, ప్రభాతవార్త

మండలంలోని కొర్లకుంట గ్రామ పోలింగ్ స్టేషన్ని ఎలక్షన్ అబ్జర్వర్ శ్రీధర్ శనివారం సందర్శించారు. గతంలో ఎన్నికలు జరిగిన విధానాన్ని, ఎదుర్కొన్న సమస్యలను యంపిడిఓ, తహశీల్దార్, ఎస్ఐ, ఇతర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## పండుగ పూట పస్తులేనా..!

**-ఆరోగ్య మిత్రలకు అందని వేతనాలు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేసే ఆరోగ్య మిత్రలకు నాలుగు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు రాక పండుగ పూట పస్తులు ఉండ లేక అప్పులు చేస్తూ కాలం వెల్లదీస్తున్నారు. జిల్లాకు సంబంధించిన ఓ అధికారి కారణంగా జీతాలు రావడం లేదని విశ్వసనీయ సమాచారం..! ఆరోగ్య మిత్రలకు జీతాలు చెల్లించే ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ జూలైతో ముగిసిన ఇప్పటి వరకు కొత్త ఏజెన్సీకి ఇవ్వకపోవడం వల్లే జీతాలు రావడం లేదని తెలుస్తోంది. సదరు అధికారి జిల్లా ఉన్నతాధికారులు కూడా వీరి పట్ల స్పందించడం లేదని సమాచారం, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని ఆరోగ్య మిత్రలు వేడుకుంటున్నారు.

## నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేత

**-నష్టపోయిన బాధితులు**

నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త

మున్సిపల్ రెవిన్యూ అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే ఇంటి నిర్మాణం చేపడుతున్నారనే నెపంతో శనివారం పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో పిల్లర్ల వరకు ఉన్న నిర్మాణాన్ని ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన గద్దె దివ్య రాజు దంపతులకు 111 సర్వే నెంబర్లో స్థలం ఉన్నది వీరికి గృహలక్ష్మి పథకం క్రింద ఇల్లు మంజూరి కావడంతో కౌన్సిలర్ సహకారంతో ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు. కాగా నిర్మాణం జరుగుతున్న సమయంలో రెవిన్యూ సిబ్బంది నిర్మాణాలను ఆపేందుకు ప్రయత్నం చేశారు. రూపాయలు 50వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో 15వేలు ఇవ్వామని వారు తెలిపారు. ఏకారణం చేతనో ఇంటినిర్మాణం నిలుపుదల చేశారు. దంపతులిద్దరితో పాటు వారి బందువు రాజు వేములవాడకు పోయారు. అకస్మాత్తుగా శనివారం ఉదయం మున్సిపల్ టీపీవో, ఎంఆర్ఐలు ఉదయం 7గంటలకే పోయి పిల్లర్లను ధ్వంసం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న వారి బందువు రాజు నర్సంపేటకు చేరుకొని తమకు ముందస్తు ఎలాంటి నోటీసులు కానీ సమాచారం ఇవ్వకుండా ఇల్లు ఎందుకు ధ్వంసం చేశారని స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి ఆందోళన చేశారు. అడిగినంత డబ్బులు ఇవ్వలేదనే నెపంతోనే కూల్చివేశారని ఇట్టి విషయం పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని రాజు తెలిపారు.



# నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ యాకస్వామి

**-బస్సులో మరచిపోయిన రూ.5వేల నగదు అందజేత**



**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడు మరచిపోయిన రూ.5వేల నగదు,విలువైన డాక్యుమెంట్స్ అట్టి ప్రయాణికుడికి నిజాయితీతో అందజేసి ఆదర్శంగా నిలిచాడు నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ పోతరాజు యాకస్వామి.నర్సంపేట డిపోకి చెందిన ఏపి 25 జడ్ 0016 నెంబర్ గల అర్టీసి పల్లెవెలుగు బస్సు పై కండక్టర్ యాకస్వామి శుక్రవారం విధులు నిర్వర్తించాడు.అతని బస్సు నర్సంపేట మరియు ఓటాయి మధ్యన విదులు నిర్వర్తించాడు.ఆ క్రమంలో సాధిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య అనే వ్యక్తి రాత్రి ఆర్టీసీ బస్సెక్కి తన సీట్లోనే రూ.5 వేలు నగదుతో కూడిన పర్స్,విలువైన బ్యాంక్ పాస్ బుక్,ఏటీఎం,ఆధార్ కార్డ్స్ మరచిపోయి దిగివెళ్లి పోయిండు.ఇది గమనించిన విధులు నిర్వర్తిస్తున్న కండక్టర్ యాకస్వామి పర్సును సెక్యూరిటీ కానిస్టేబుల్ దేవేందర్‌కు డ్రైవర్ రెడ్యాతో కలిసి 5వేల రూపాయలు నిజాయితీగా అందజేశాడు.ఈ సందర్భంగా డిపో ఉద్యోగులు కండక్టర్,డ్రైవర్‌ను అభినందించారు.

# రామాలయ నిర్మాణానికి భూమిపూజ



**గంగారం, నవంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని దుబ్బగూడెం శివారు మామిడిగూడెం గ్రామంలో చేపట్టనున్న రామాలయ నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న రెడ్‌కో చైర్మన్ ఏరువా సతీష్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో రామాలయం నిర్మించడానికి ముందుకొచ్చిన ఆలయ కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు కూడా ఎల్లవేళలా ఉంటాయన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పురోహితుల వేద మంత్రాల నడుమ భూమి పూజ నిర్వహించి గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్య మేళ, కలశస్థాపన, బ్రహ్మయజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కోమట్లగూడెం కోదండరామాలయ కమిటి చైర్మన్ సైప సురేష్, వైద్యకమిటి చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, రోటరీక్లబ్ ప్రతినిధి బాదం రంజిత్, సర్పంచ్ ఈసం కాంతారావు, ఈసం సమ్మయ్య, ఈసం పాపారావు, గోగు ముత్తయ్య, జనగం సురేష్, పూజారి చెన్నూరి రవికుమార్, సాంబయ్య, రవి, వీరస్వామి, సుధాకర్, పాపారావు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు



**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

బాలాజీ విద్యా సంస్థలలో భాగమైన అక్షర ద స్కూల్ మరియు బిట్స్ స్కూల్‌లో దీపావళీ పండుగను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి,దీపాలు వెలిగించి,క్రాకర్స్ బాణా సంచా కాలుస్తూ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్ హాజరై మాట్లాడుతూ చీకటిని ప్రారదోలుతూ వెలుగులు తెచ్చె పండుగగా,విజయానికి ప్రతీకగా దీపావళీ పండుగను జరుపుకోవడం జరుగుతుందని పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల సెక్రెటరీ రాజేశ్వర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి, సీఎవో సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని పాల్గొన్నారు.

## కేసీఆర్ సభ ఏర్పాట్లు పరిశీలన



**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఈ నెల 13న నర్సంపేట (సర్వాపురం) లో జరగనున్న ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.

## ప్రభుత్వ వాహనాలను కూడా తనిఖీ చేయాలి



**నర్సంపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఎన్నికల తనిఖీల్లో భాగంగా చేపడుతున్న తనిఖీలలో ప్రభుత్వ వాహనాలను కూడా తనిఖీ చేయాలని ఎన్నికల సాధరణ ఖర్చుల పరిశీలకుడు హామీద ప్రశాంత్‌సింగ్ ఆదేశించారు. శనివారం అయ్యప్పగుడి వద్ద ఉన్న చెక్ పోస్టును తనిఖీ చేశారు. అదేవిధంగా ఆర్వో కార్యాలయాన్ని తనిఖీ చేసి మాట్లాడుతూ ప్రభుత్వ వాహనాలను కూడా తనిఖీ చేసినప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను ప్రతి ఒక్కరు తూచా తప్ప కుండా పాటిస్తూ గత ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అలాంటి సమస్యలు మరణ పునరావృతం కాకుండా జాగ్రత్తలు పాటించాల న్నారు. ఎన్నికల ఖర్చుల నివేదికలను సమర్పించాలని సూచించారు. ఈ సమీక్షలో రిటర్నింగ్ అధికారి కృష్ణవేణి, ఏసీపీ తిరుమల్, ఏఆర్వో విశ్వప్రసాద్, సీఐలు కిషన్‌లు, రవికుమార్, ఏఈవో శ్రీనివాస్ ఉన్నారు.

## ఆర్థిక సాయం



***నెల్లికుదురు, నవంబర్ 11, ప్రభాతవార్త***

మండలంలోని జామతండా శివారు నిమ్మతండాకు చెందిన స్నేహితుడు గుగులోతు నరేష్ ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన క్రమంలో బాల్యం నాటి స్నేహితులు మృతుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చి రూ.1లక్షను ఆర్థిక సహాయంగా అందచేశారు.వివరాల్లోకి వెళితే మండలంలోని నిమ్మతండకు చెందిన మృతుడు గుగులోతు నరేష్ ఇటీవల బుధవారం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన విషయం విదితమే,కాగ మృతుని స్నేహితులు కేసముద్రం మండల గాంధీనగర్ శివారు వెంకట్రాం తండాకు చెందిన కాంగ్రేస్ పార్టీ యువజన నాయకులు భూక్య రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి శనివారం రూ.1లక్షను అందచేశారు.భవిష్యత్‌లో స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని,త్వరలో మరో రూ.50వేలను అందచేయనున్నట్లు తెలిపారు.

# నర్సంపేట వార్త

## ఎన్నికల్లో పెద్దికి ఆర్‌పిఐ మద్దతు

**-రాష్ట్ర అధ్యక్షుడు సాంబయ్య**



**చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డికి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య అన్నారు.ఈ మేరకు చెన్నారావుపేటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా సుదర్శన్ రెడ్డి గెలిచాక నర్సంపేట ప్రాంతం ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.గతంలో గొడవలు కొట్లాటలు హత్య రాజకీయాలు జరిగే ఉన్నారు అలాంటిది టిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయన్నారు.పెద్ది చొరవతో సాగు తాగునీటి రంగలతో పాటు వైద్య రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. అలాంటి వ్యక్తికి మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కుండే మల్లయ్య, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, రాసమల్ల సతీష్, మూడు రమేష్, గుగులోతు రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్దార్థ విద్యార్థులు



**చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు సృజన ఉత్సవాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శనివారం తెలిపారు.పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మాలోతు తరుణ్ కుమార్, బి శివానందలు ఈ నెల 10న వరంగల్‌లోని లర్నస్ ల్యాండ్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సృజనోత్సవ పోటీలలో పాటల పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది అన్నారు.ఈ నెల 15న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను చైర్మన్,ఉపాధ్యాయులు అబినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండేం కరుణాకర్ రెడ్డి, జగదీశ్వర్, వెంకటేశ్వర్లు, వీరాచారి, మేడి రమేష్ గౌడ్, బాలరాజు, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# వడ్డెర కులస్తులను ఎస్టీలో చేర్చాలి

**-రాష్ట్ర అధ్యక్షులు**

**శివరాత్రి అయిలుమల్లు**



*బచ్చన్నపేట, నవంబరు 11 ప్రభాతవార్త :* ఏపార్టీ అయితే వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేస్తామని హామీ ఇచ్చే పార్టీకే వడ్డెర కులస్తుల పూర్తి మద్దతు ఉంటుందని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలుమల్లు అన్నారు. శనివారం బచ్చన్నపేట మండలంలోని శ్రీనిధి ఫంక్షన్‌హాల్‌లో వడ్డెర కులస్తుల మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 40లక్షలమంది వడ్డెర కులస్తులు ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో వారి సంక్షేమంకోసం పనిచేసే వారికే మద్దతు ఇస్తామన్నారు. అదేవిధంగా ఎస్టీ జాబితాలో చేర్చేవరకు పోరాడుతామన్నారు. ఈసందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా శివరాత్రి రాజు, గౌరవ అధ్యక్షులుగా గొలుసుల కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివరాత్రి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా దండుగుల రాజు, ఉపాధ్యక్షులుగా కొమనమరాజుల కిష్టయ్య, బోదాస్ నరసయ్య, శివరాత్రి కొమురయ్య, కార్యదర్శులుగా గొలుసుల సమనమయ్య, దండుల రాజు, యాదగిరి, దాసు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా బోదాసు సంపత్, దండ్ల కనకరాజు ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి శివరాత్రి రాజనర్సు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్, వెంకటేశ్ శివరాత్రి తిరుపతి, బోదాస్ వెంకటేశ్, దండుగుల వెంకటేశ్, కులపెద్దలు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ కులదైవం శ్రీధన్వంతరీ భగవాన్‌జయంతి వేడుకలు

*పాలకుర్తి, నవంబరు 11 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల అధ్యక్షులు నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సోమశేఖర్ ఆధ్వర్యంలో ధన్వంతరి భగవాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు జంపాల అంజయ్య, గౌరవ అధ్యక్షులు ముక్కెర సోమయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల సోమేశ్వర్, కోశాధికారి జంపాల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ, కార్యదర్శి గొల్లపల్లి రాజశేఖర్, సహాయ కార్యదర్శి జంపాల సోమన్న, ప్రచార కార్యదర్శి జంపాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అన్నందాస్ హరీష్, పగిడిపాల శేఖర్, గొల్లపల్లి సాయి, మాజీ అధ్యక్షులు గొల్లపల్లి సోమయ్య, గొల్లపల్లి గణేష్, దామోదర్, సోమనారాయణ, సురేష్, స్వామి, సంతోష్, శ్రీధర్, వంశీ, వెంకటేశ్, సోమనర్సయ్య పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం

*చిల్పూర్, నవంబరు 11 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీరామోజు భాస్కరాచారి వసంత, జనగామ జిల్లా వైద్యాధికారి(డీఎంహెచ్‌వో) డి.రవీందర్‌గౌడ్, భాగ్యలక్ష్మీ కుటుంబ సభ్యులు పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

## కట్కూరులో అక్రమ మద్యం పట్టివేత

*బచ్చన్నపేట, నవంబరు 11 ప్రభాతవార్త :*

మండలంలోని కట్కూరు గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన మద్యంను శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ. మధుసూదన్, జి.బాబులాల్, వంశీకృష్ణ, బచ్చన్నపేట ఎస్ఐ కంకల సతీష్ పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఐఎంఎఫ్ మద్యం అక్రమ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ బృందం విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం కట్కూరు గ్రామానికి చెందిన ముసిని వెంకటయ్య ఇంటిపై దాడిచేయగా అతని వద్దనుంచి ఐఎంఎఫ్ మద్యాన్ని మొత్తం రూ.90వేల విలువైనది స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను చర్యల నిమిత్తం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాదిగల విశ్వరూప మహాసభకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*రఘునాథపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త :*



మాదిగల చిరకాలం ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తున్న మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ విజయవంతం కొరకు రఘునాథపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆర్‌టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో రఘునాథపల్లి మండలంలోని అన్ని మాదిగ గూడెంల నుంచి మాదిగ ప్రజలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కొయ్యడ మల్లేశ్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు జేరిపోతుల సుధాకర్ మాదిగ, కొడిదేటి కుమార్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, మచ్చ అబ్బయ్య మాదిగ, సుంచు సురేందర్ మాదిగ, తాళ్లపల్లి ఎల్లయ్య, చింత నరేష్, కొడిదేటి శ్రీనివాస్, ఉడుగుల నర్సయ్య, కొయ్యడ భిక్షపతి, గడ్డం ఆనంద్, కట్కూరి యాదగిరి, మంతపురి అనిల్, ఎంగలి నగేష్, కన్నారపు మల్లేశ్ కొడిసెల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏల సుందర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు, ప్రజాప్రతినిధులు

*దేవరుప్పుల, నవంబరు 11 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలంలోని గ్రామాల రైతులు, ప్రజలు కోతులనుంచి పడుతున్న ఇబ్బందులు, రైతుల పంటనష్టం దృష్ట్యా మండల రైతులు ప్రజలు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, బీఆర్ఎస్ నాయకులు ఏల సుందర్ దృష్టికి తీసుకరాగా కోతుల స్వైరవిహారం నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని మంత్రి దయాకర్‌రావును బీఆర్ఎస్ ముఖ్యనాయకుల ఏల సుందర్‌కు ఇచినచన ఆదేశాల మేరకు తిరుపతి నుంచి పిలిపించి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్‌లతో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని వివిద గ్రామాలలో బోన్‌లు ఏర్పాటు చేయించి కోతులను పట్టించి అడవులలో వదిలేస్తున్న విషయం తెలిసినదే. అందులో భాగంగానే మండలంలోని చిన్నమడూరు గ్రామంలో గత రెండు రోజులుగా కోతులను పట్టిస్తుండగా శనివారం వీక్షించడానికి స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఏల సుందర్‌కి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.



## ఎస్ఆర్ డిజి పాఠశాలలో దీపావళి వేడుకలు

*భూపాలపల్లి, నవంబర్11, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో శనివారం దీపావళి పండుగను పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దీపావళి ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజు జరుపుకుంటామని, దీపాల ప్రకారంను దీపావళి అని ఇంటి ముందు వరస ప్రకారం ఏర్పాటు చేస్తారని అన్నారు. చెడుపై మంచి విజయం సాధించటం సంకేతంగా దీపావళి రోజున లక్ష్మిదేవిని పూజించటం జరుగుతుందన్నారు. తెలుగు నేలపై అత్యంత భక్తి విశ్వాసాలతో జరుపుకునే పండుగ దీపావళి అని విద్యార్థులకు వివరించారు.



## పదవి విరమణ కార్మికులకు బెనిఫిట్స్ అందజేయాలి

*భూపాలపల్లి, నవంబర్11, ప్రభాతవార్త*

పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులకు వెంటనే వాళ్లకు వచ్చే బెనిఫిట్స్‌ను అందజేయాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో 30 ఏళ్ల పాటు వివిధ కేటగిరిలలో పనిచేసి, ఉత్పత్తి ఉత్పాదకతలో భాగస్వామ్యం అయిన కార్మికులు రిటైర్డ్ అయిన అనంతరం వారికి వచ్చే బెనిఫిట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. 2021 జూలై 1 నుండి బొగ్గు గని కార్మికులు 11వ వేతన ఒప్పందం పరిధిలోకి రావటం జరిగిందని, ఆగస్టు 31 లోపు రిటైర్డ్ అయిన వారికి ఇప్పటి వరకు అందజేయలేదన్నారు. రిటైర్మెంట్ అయిన వారికి ఏరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రిటైర్‌మెంట్ అయిన ఆరు మాసాల వరకు బెనిఫిట్స్ చెల్లించనందున ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

# స్వీప్ కార్యక్రమాల ప్రచారాన్ని విభిన్న రీతులలో చేపట్టాలి

**మహబూబాబాద్, నవంబర్11, ప్రభాతవార్త**

ఓటరు చైతన్యం, అవగాహన కొరకు చేపడుతున్న స్వీప్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు విభిన్న రీతులలో చేపడుతూ ఓటర్లను ఆకర్షితులను చేయడమే గాక ప్రభావితులను చేసేవిగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టరేట్‌లో నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచార స్వీప్ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా రూపొందించాలన్నారు. ఓటరు నమోదు ఎక్కడైతే తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాల పరిధిలో తప్పనిసరిగా స్వీప్ ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పట్టణంలోని జనసమూహ ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టాలని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్లెక్సీలతో, కటౌట్‌లతో తెలంగాణ సాంస్కృతిక సారథులతో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. కొవ్వొత్తులతో దీపాలు వెలిగించి సాయంత్రం వేళల్లో పట్టణంలో భారీగా ప్రదర్శన చేపట్టాల న్నారు. అలాగే రంగోలి కార్యక్రమం నిర్వ హించా లన్నారు. బైక్, సైకిల్ ర్యాలీలు, కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, ఆటపాటల పోటీలు నిర్వ హించా లన్నారు. జిల్లాలోని ప్రజలందరికి తెలిసిన ప్రముఖులతో ఓటుహక్కు వినియో గించు కోవడంపై ఆవశ్యకతను తెలిపేలా వీడియో క్లిప్ తీపించి యాడ్‌గా రూపొందించి ప్రచారానికి వినియో గించుకోవాలన్నారు. అలాగే వివిధ పనులు నిర్వహించే కూరగాయాల విక్రయ దారులతో, రైల్వే కూలీలతో, ఆటో, ఆర్టీసి, ప్రైవేట్ వాహనాల డ్రైవర్‌లతో యాడ్ రూపొందించి వారితో ఓటుహక్కు వినియో గించు కోవాలని చెప్పించాలన్నారు. వాకర్స్, క్రీడాకారులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో ర్యాలీలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతా లలో స్వయం సహాయక సంఘాల మహి ళలతో, ఆశా కార్యకర్తలతో అవగాహన కల్పించేలా కృషిచేయాలన్నారు. ఈ సమీక్షలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, తహశీల్దార్లు నరేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఓటు వేసి, బిఆర్ఎస్‌ను గెలిపిద్దాం

## బతుకమ్మలు, బోనాలతో నీరాజనాలు

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు,నవంబర్ 11,ప్రభాతవార్త**



అభి వృద్ధికి ఓటు వేద్దాం బిఆర్ఎస్‌ను గెలిపించు కుందా మని,నియోజకవర్గాన్ని అన్ని విధా లుగా అభివృద్ధి చేశామని నేనే ఎవరిని మోసం చేయలేదు కనుకనే వర్ధన్నపేట పాలకుర్తి నియోజకవర్గం నుండి ఏడుసార్లు ప్రజలు గెలిపించా రని పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని కంటాయ పాలెం, గుర్తూర్, కానాపురం, అమ్మా పురం, జీకే తండ, అచ్చుతండా, చింతల పల్లి, కొమ్మనపల్లి, బోజ్యాతండా,వెల్లికట్టే,పెద్ద మంగ్య తండా,టిక్య తండా గ్రామాలలో ప్రచారం నిర్వ హించగా మహిళలు బోనాలు, బతుకమ్మ, డబ్బు సప్పులతో ప్రజ లందరూ నిరాజనాలు పలికారు.ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచారములో మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ పాలకుర్తి నియజకవర్గాన్ని అని ి విధాలుగా అభివృద్ధి చేశామని,గత 70 సంవత్స రాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.ప్రజలు ఎమ్మెల్యేగా నిలబడినప్పుడల్లా అత్యధిక మెజార్టీతో నన్ను గెలి పించారని ఇప్పుడు కూడా మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి అత్యదిక మెజార్టితో గెలిపించాలని ప్రజలను కోరారు. తొర్రూరును, డివిజన్ మున్సి పల్‌గా మార్చానని, తండా లను గ్రామ పంచాయతీలుగా తీర్చి దిద్దు కున్నామని అన్నారు. తొర్రూరు పట్టణ, గ్రామ అభివృద్ధికి కోట్ల నిధులను తెచ్చి సిసి రోడ్లు,సైడ్ కాలువలు,మిషన్ భగీరథ వాటర్,చెక్ డ్యాములు, సెంటర్ లైటింగ్,తదితర అభివృద్ధి కార్యక్ర మాలు చేశామని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, కెసిఆర్ కిట్టు, వృద్ధుల వితంతువుల, ఒంటరి మహి ళలకు, వికలాంగులకు ఆసరా పెన్షన్ అందిస్తు న్నారని వచ్చే ప్రభుత్వంలో దశల వారీగా రూ.3వేల నుండి విక లాంగులకు రూ.5వేల వరకు పెంచ బోతు న్నామని తెలిపారు. కెసిఆర్ బీమా, అన్నపూర్ణ పథకం రూ.4 వందలకే గ్యాస్ సిలిండర్ అసైన్డు భూములు యాజ మాన్య హక్కులను కల్పించ బోతున్నా మన్నారు. అంతే కాకుండా కరోనా కష్టకాలంలో పాలకుర్తి నియోజక వర్గం ప్రజలను కా పా డ ు క ు న్నా న ని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ కష్టాలతో మోటర్లు కాలుతూ ఇబ్బందులు పడ్డామని,ప్రస్తుత ముఖ్య మంత్రి కేసీఆర్ 24 గంటల కరెంటు, రైతు బంధు,రైతు రుణాలు,రైతు పండించిన గిట్టుబాటు ధరలు అందిస్తూ రైతులను ఆదు కుంటు న్నారని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ట్రస్ట్ కోఆర్డినేటర్ ఉషా దయాకర్‌రావు,ఎంపీపీ అంజయ్య,జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్,లింగాల వెంకటనారాయణ గౌడ్, కిషోర్ రెడ్డి,బిర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మెరుగు ప్రకాష్, ఎంపీటీసీలు మెరుగు రమేష్ మాధవి, దేవమ్మ, ఉప్పలయ్య, సర్పంచులు శ్రీపాల్ రెడ్డి, రవీందర్ చారి,కడం యాకయ్య, నాయకులు వీరారెడ్డి, భాస్కర్,కుమార్ ఈయనపెల్లి శ్రీనివాస్, జక్కుల రామ్‌రెడ్డి, పాపిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపి టీసీలు, బిఆర్ఎస్ సీని యర్ నాయకులు, కార్య కర్తలు, అభి మానులు, కళాకారులు, మహిళలు,పాల్గొన్నారు.

# పూర్తయిన నామినేషన్ల ఘట్టం

మొదటి పేజి తరువాయి

సిహెచ్. శివలిం గయ్య తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 30న నిర్వహించే ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెస్ట్‌జోన్ డీసీపీ సీతా రాంతో కలిసి మాట్లాడారు. జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాలకు 99నామినేషన్లు దాఖలైనట్లు కలెక్టర్ తెఇపారు. జనగామ 32, పాలకుర్తి 39, స్టేషన్‌ఘన్‌పూర్ 28 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. ఇందులో జాతీయ, రాష్ట్రీయ పార్టీలనుంచి 17మంది, రిజిస్ట్రేషన్ పార్టీల నుంచి 35మంది, స్వతంత్ర అభ్యర్థులుగా 47మంది నామినేషన్ వేసినట్లు తెలిపారు. స్క్రూటీని అనంతరం ప్రధాన పార్టీలకు వారికి సంబంధించిన గుర్తులు, మిగతా ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. అల్ఫాబెటికల్ ఆర్డరు ప్రకారం బ్యాలెట్ పత్రం ఉంటుందని, ముందుగా ప్రధాన పార్టీలు అనంతరం మిగతా వారిపేర్లు ముద్రిస్తామని తెలియ చేశారు. కాగా, జిల్లాలోని మూడు నియోజక వర్గాల పరిధిలో ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి కావాల్సి న శిక్షణ తరగతులు ఇప్పటికే విడతల వారీగా పూర్తిచేశామని, ఎన్నికల సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వ హించాలని తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక అధి కారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అనంతరం డీసీపీ సీతారాం మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో మొత్తం 1706పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో జనగామలో 830, పాలకుర్తిలో 434, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 442 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. వీటిల్లో 436కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఈకేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. జిల్లాలో 11చెక్‌పోస్టులు ఏరనఆపటు చేసినట్లు, జిల్లాకు రెండు కంపెనీల బీఎస్‌ఎఫ్ బలగాలు వచ్చాయని, ఇంకా కొన్ని కంపెనీ బాలగాలుకూడా రానున్నట్లు తెలియ చేశారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో రవీందర్, డీపీఆర్వో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.




# వ్యాది నిరోదక టీకాలు వేయించాలి

**కురవి, నవంబర్11, ప్రభాతవార్త**



వ్యాది నిరోదక టీకాలును 100శాతం పూర్తి చేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష అన్నారు. శనివారం మండలకేంద్రంతో పాటు మండలంలోని మొగిలిచర్ల, రాజోలు, కాంపల్లి, బలపాల, ఉప్పరగూడెం, హెల్త్‌వెల్నేస్‌సెంటర్‌లను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలను 12వారాలలో నమోదు చేయాలని, గర్భిణీస్త్రీలు అందరికి టిడి వ్యాక్సిన్ ఇప్పించాలన్నారు. అసంక్రమిత వ్యాదులు బిపి, షుగర్, హెపటెన్షన్ లను ప్రాథమికస్థాయిలో గుర్తించి చికిత్స అందించాలన్నారు. అదేవిధంగా దోమల ద్వారా వచ్చే వ్యాదులు మలేరియా, చికెన్ గున్య, డెంగ్యూ, ఫైలేరియా వ్యాదులను అరికట్టేందుకు ఫ్రైడే డ్రైడే చేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. క్షయవ్యాదిని గుర్తించడానికి తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కురవి, బలపాల వైద్యసిబ్బంది, డిపిఎం రుక్మొద్దిన్‌లు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై పోలీసుల కవాత్

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి అల్లర్లు, ఘర్షణలు చోటు చేసుకోకుండా మేమున్నామనే ధైర్యాన్ని పోలీసులు ప్రజల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో మడంలంలోని చిన్నబోయినపల్లి, రామన్నగూడెం గ్రామాలలో పోలీసుల కవాత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ కమాండెడ్ షాకిర్ అలీ, సిఐ మండల రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్, వందమంది సివిల్ సిఆర్పిఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా

# 7.37లక్షల మంది ఓటర్లు

- పురుష ఓటర్లు 3.67లక్షలు
- మహిళ ఓటర్లు 3.70లక్షలు
- థర్డ్ జెండర్ ఓటర్లు 20మంది

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :**



జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మీడియా సెంటర్‌లో శాసనసభ ఎన్నికల నిర్వహణ నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటినీ ఎన్నికలకు సంబంధించిన శనివారం విలేకరుల సమావేశం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల అక్టోబరు 4 వరకు జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 7,16,320ఓటర్లు కాగా, అందులో పురుష ఓటర్లు 3లక్షల 57వేల 514మంది, మహిళా ఓటర్లు 3లక్షల 58వేల 787మంది, థర్డ్ జెండర్ 19మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అక్టోబరు 5వ తేదీనుంచి 31వరకు నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా 9629మంది పురుష ఓటర్లు, 11803మంది మహిళ ఓటర్లు, ఒకరు థర్డ్ జెండర్ మొత్తం 21,433నూతన ఓటర్లుగా నమోదు అయినట్లు తెలిపారు. ఈనెల 10 నాడు ప్రకటించిన చివరి ఓటరు జాబితా ప్రకారం 3లక్షల 67వేల 143మంది పురుష ఓటర్లు, 3లక్షల 70వేల 590మంది మహిళా ఓటర్లు, థర్డ్ జెండర్ 20 ఓటర్లు, మొత్తం 7లక్షల 37వేల 753మంది ఓటర్లుగా జిల్లాలో నమోదు అయ్యారని జిల్లా ఎన్నికల అధికారి తెలియచేశారు.

## బిజేపికి, పదవులకు రాజీనామా తాటి కృష్ణ

**పొమ్మనకుండా పొగ పెట్టారు**

**ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని ఇవ్వలేదు**

**బిజేపీలో సమ న్యాయం లేదు**

**ఇంత కష్టపడ్డా పట్టించుకున్న వాళ్ళు లేరు**

**విలేకరుల సమావేశంలో కన్నీటి పర్యంతమైన క్రిష్ణ**



**మంగపేట నవంబర్11, ప్రభాతవార్త**

గత 2సంవత్సరాలుగా ములుగు జిల్లాలోని అన్ని గ్రామాల్లో బిజేపీని బలోపేతం చేశాను, రాత్రనక పగలనక కార్యకర్తల కష్టాల్లో పాల్పంచుకున్నానని, బిజేపీ అంటే తెలియని గ్రామాల్లో బిజేపీ కార్యకర్తలను తయారు చేశానని ములుగులో ఎమ్మెల్యే టికెట్ నీకే ఇస్తామని నమ్మబలికిన బిజేపీ పెద్దలు చివరకు నమ్మించి మోసం చేశారని నిన్నకాక మొన్న వచ్చిన ప్రహల్లాద్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన నాటి నుండి నేటి వరకు బిజేపీ పెద్దలు వవరూ కూడా తనకు ఫోన్ చేసింది లేదని అందుకే బీజేపీకి, పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్ననని తన అనుచరులతో సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలో బిజేపీ పార్టీలో చేరిన రోజున పార్టీ పెద్దలు ములుగులో నీకే ఎమ్మెల్యే టికెట్ ఇస్తామన్నారు. పార్టీని బలోపేతం చేసుకోవాలని సూచించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తన దగ్గర ఉన్న డబ్బులు, దొరికిన కాడల్లా అప్పు తీసుకుని వచ్చిన పార్టీని అభివృద్ధి చేస్తే నేడు తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా కొత్తగా వచ్చిన వారికి టికెట ఇచ్చారని బిజేపీలో సమ న్యాయం ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. నారాజకీయ జీవితాన్ని బీజేపీ సర్వనాశనం చేసిందని తాటి క్రిష్ణ విమర్శించారు. తనకు బిజేపీ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు అండగా ఉంటామని హామీ ఇచ్చిన నాయకులు నట్టేట ముంచారని విమర్శించారు. తనకు టికెట్ రాని నాటి నుండి తన అభిమానులు, అనుచరులు వచ్చి కలుస్తున్నారని అయితే 5మండలాల ఉండి వచ్చిన ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ప్రతీ ఒక్కరు కూడా బిజేపీకి రాజీనామా చేయాలని కోరారు. అందుకే మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో క్రిష్ణ వెల్లడించారు. త్వరలోనే మండలాల్లో పర్యటించి అందరి సలహాలు తీసుకుని రాజకీయ భవిష్యత్‌పై కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ఈసమావేశంలో 5మండలాలకు చెందిన ముఖ్యనాయకులు సుమారు వంద మందికిపైగా హాజరయ్యారు.

**బీఆర్ఎస్‌లో చేరే అవకాశం.?**

బీజేపీ పార్టీకి, పదవులకు రాజీనామా చేసిన తాటి క్రిష్ణ త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారని సమాచారం. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ పెద్దలతో సమావేశం అయినట్లు తెలిసింది. త్వరలోనే బీఆర్ ఎస్ పార్టీలో చేరతారా అన్నది మరో రెండి రోజుల్లో తేలనుంది.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి పరామర్శ

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన రేగుల బాబు అనే యువకుడు రెండు రోజుల క్రితం కువైట్‌లో అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని వేములవాడ నియోజక వర్గ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించేందుకు కృషి చేస్తామన్నారు. మృతుడి పిల్లల భవిష్యత్ చదువు కోసం సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్మికుల బాధలు తీరాలంటే సామాన్యుల పార్టీ అయిన బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తనను గెలిపించాలని అన్నారు. గోలి మోహన్ వెంట నియోజక వర్గ ఉపాధ్యక్షుడు కోరుట్ల రమేష్, చందుర్తి మండలం ప్రధాన కార్యదర్శి ముదిగంపల్లి రాములు, కోశాధికారి బాబు, కార్యదర్శి అశోక్, నితిన్, చిరంజీవి, శివ శంకర్ తదితరులు ఉన్నారు.

## మద్యం, గుడుంబా, బెల్లం, పటికలు అక్రమ రవాణా చేస్తే చర్యలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మద్యం, గుడుంబా, బెల్లం, పటికలు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాధ తెలిపారు. మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మెట్‌పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథలాపూర్ మండలాల్లో ఇప్పటి వరకు 129కేసులు నమోదు చేసి, 25మందిని అరెస్ట్ చేశామన్నారు. 958లీటర్ల గుడుంబా, 395కిలోల బెల్లం, రెండు ద్విచక్రవాహనాలు, 183లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 67వేల 940లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు వివరించారు. పలు మండలాల్లో తహశీల్దార్ ఎదుట ఇప్పటి వరకు 29మందిని బైండోవర్ చేశామని సీఐ రాధ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు, కానిస్టేబుల్స్ ఉన్నారు.

## అవమానభారంతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఐకెపి సెంటర్ వద్ద జరిగిన చిన్న గొడవతో ఒక మహిళ చెప్పుతో కొడతానంది అనే అవమాన భారంతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో ధూళికట్ట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ కథనం ప్రకారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన పెద్ది కనకయ్య 65 అనేది వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. శుక్రవారం ఐకెపి సెంటర్ వద్ద మృతునికి పెద్ద వెంకటయ్య కు మధ్య కాంట విషయంలో గొడవ జరిగింది. అమరగుండ చంద్రయ్య అమరగుండ లక్ష్మీ సంతోష్‌లు బూతులు తిట్టి మహిళా చెప్పుతో కొడతానంది అనే విషయాన్ని రాత్రంతా నిద్రపోకుండా అవమానంగా భావించి శనివారం ఉదయం బీరన్న దేవాలయం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ తెలిపారు. నా భర్త చావుకు పైన వ్యక్తులే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య ఐలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

## సైనిక్ స్కూల్ డైరెక్టర్ కె.సి. గోవింద్ రావు



**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ స్కూల్ డైరెక్టర్‌గా రిటైర్డ్ కల్నాన్ కె.సి. గోవింద్ రావు నియామకం అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులను విడుదల చేయగా అయన శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్య, పెరెంట్స్ కమిటి చైర్మెన్ భూత్కురి శంకర్ ఆద్వర్యంలో ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సి.హెచ్.లచ్చయ్య, పాఠశాల బోధన బోధేనతర సిబ్బంది పలువురు పెరెంట్స్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతి వేడుకలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాలలో మౌలానా అబ్దుల్ ఖలామ్ ఆజాద్ యూత్ జగిత్యాల అధ్యక్షులు ముజాహిద్ అదిల్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం,మైనార్టీ దినోత్సవం సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు,భారతదేశ మొట్టమొదటి విద్యా శఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో మీర్ కాజీం అలీ,నేహాల్,ఇర్ఫాన్ జాఫర్ రషీద్,ఖలీద్ ఖాన్,హాఫిజ్ జియా ఉద్దీన్ అఖిల్,కలిం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ యూత్ సభ్యులు అమేర్ హుస్సేన్ నాజిం,జహిబ్,రియాజ్,వసి,మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గుత్తికోయ విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

మండలంలోని కొమరం భీమ్‌నగర్‌లో శనివారం గుత్తికోయ విద్యార్థులకు లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో యూనిఫామ్స్ దీపావళి సందర్భంగా నూతన వస్త్రాలు అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా గుత్తి విద్యార్థులు పప్కాపురం పాఠశాలకు రెండు కిలోమీటర్లు కాలినడక చదవుకోడానికి వెళ్తూ ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలం వచ్చిందంటే వాగు ఉప్పొంగితే పాఠశాలకు వెళ్లడం వారికి కష్టంతరంగా ఉండేది. పలుమార్లు పత్రికల్లో ఇట్టి విషయం ప్రచురించడంతో స్పందించిన లయన్స్ క్లబ్ వారు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ విద్యా కేంద్రం ఏర్పాటు చేశారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఉపాధ్యాయురాలని నియమించి ఆమెకు ప్రతి నెల వేతనాలు చెల్లిస్తూ విద్యార్థులకు పాఠశాల సామాగ్రి పెన్నులు బుక్స్ అందించేవారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని లైన్స్ క్లబ్ వారు కొమరం భీం గూడానికి చేరుకొని గుత్తి కోయలతో భోజనం ఏర్పాట్లు చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ.. ఊరుకు దూరంగా అటవీ గ్రామాలలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నటువంటి గుత్తి కోయలు జీవన విధానం సౌకర్యాలు అంంత మాత్రమే ఉంటాయని గుత్తి కోయలు మనం అందరం సమానులే అని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు అన్ని రంగాలలో ముందుండాలి



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

లయన్ అజిత్ నాయర్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ వివేకానందపురం వారిచే శనివారం తాడ్వాయి అటవీ ప్రాంతంలో మొండియాల తోగు, జలగలంచ గోత్తికోయలు గుంపులకు 125 బ్లాంకెట్లు పంపినీ చేశారు. అనంతరం ఏటూరునాగారం అటవీ ప్రాంతం పుప్కాపూర్ వద్ద గల కొమురం భీం నగర్‌లో మూడు సంవత్సరాలుగా నడుస్తున్న లయన్ ఆదివాసీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు స్కూల్ యూనిఫామ్స్, దీపావళి సందర్భంగా నూతన వస్త్రాలను బహుక రించారు. అనంతరం కొమురంభీం వాసులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు మాట్లాడుతూ.. ములుగు అటవీ ప్రాంతంలో తమ క్లబ్ గత ఎనిమిది సంవత్సరాలుగా లక్షల విలువ గల సేవా కార్యక్రమాలు చెప్పుడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు శైలజా నాయర్, మృదుల మోహన్, సురేఖ శ్రీరామ్, భావనా జైత్ర, హారబిందెర్ సింగ్, మారుతి ప్రసాద్, అమిత్ శర్మ, చంద్రశేఖర్, దుర్గారావు, భుజాగుండ్ల మొగలి పాల్గొన్నారు.

## ఎస్టీసెల్ మండల అధ్యక్షుడిగా వెంకన్న

**కేసముద్రం, నవంబర్ 11, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని భూక్యారాం తండాకు చెందిన భూక్య వెంకన్న నియామకమయ్యారు. ఈమేరకు డిసిసి అధ్యక్షుడు శనివారం ఆయనకు నియామకపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వెంకన్న పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.